www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# సాయి ప్రసాద్‌రెడ్డిపై ఆరోపణలు నిరూపించాలి



- ఎమ్మెల్యే పార్థసారథిపై వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు: బి.దేవా విమర్శలు

**ఆదోని,మే14.అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణం నందు జగనన్న కాలనీ భూముల విషయంలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డిపై ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి చేసిన ఆరోపణలు నిరాధారమని వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు బి.దేవా పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగనన్న కాలనీ కోసం 178 ఎకరాల భూమిని ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి ఎకరాకు రూ.13.50 లక్షల చొప్పున మొత్తం రూ.24.30 కోట్లకు కొనుగోలు చేసిందన్నారు. అలాంటప్పుడు రూ.128 కోట్ల అక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే ఎలా చెబుతున్నారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుంచి అక్రమ అగ్రిమెంట్లు చేసుకున్నారని చేసిన ఆరోపణలను ఒకరినైనా నిరూపించాలని సవాల్ విసిరారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గత రెండేళ్లలో ఆదోని అభివృద్ధికి ఏం చేశారో ప్రజలకు చెప్పాలని కోరారు. అభివృద్ధి చేసే సామర్థ్యం లేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలని సవాల్ చేశారు. నియోజకవర్గంలో నీటి సమస్యలు, దొంగతనాలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# ప్రజల దాహార్తి తీర్చిన నాయకుడు ఉమ్మి సలీం

- నీటి సమస్య పరిష్కారంతో గ్రామస్తులు ప్రశంసలు అందుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మి సలీం





**ఆదోని,మే14.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం కుప్పగల్ గ్రామంలో మూడు రోజుల క్రితం చోటుచేసుకున్న నీటి కొళాయి వివాదంలో గాయపడిన టిడిపి కార్యకర్తను మంగళవారం రోజున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం పరామర్శించి.చికిత్స పొందుతున్న కార్యకర్త ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి ధైర్యం చెప్పిన విషయం పాఠకులకు విధితమే.అనంతరం కుప్పగల్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించిన ఉమ్మి సలీం గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెండు మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటిని పంపిణీ చేశారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు తాగునీరు అందించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మి సలీం మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల బాధ్యత. కుప్పగల్ గ్రామ ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే స్పందించాం. కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడంతో పాటు గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా రెండు మంచి నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. ప్రజల పక్షాన నిలబడటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని అన్నారు.గ్రామ ప్రజలు కూడా తక్షణ స్పందనతో మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసిన ఉమ్మి సలీంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# మహిళను కాపాడిన బ్రహ్మంగారి మఠం పోలిసులు




**బ్రహ్మంగారిమఠం,మే14.అక్షర టైమ్స్:-** గురువారం ఉదయం 6.30 గంటలకు బ్రహ్మంగారిమఠం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లో ఆళ్లగడ్డకు చెందిన షేక్ సైదా బి అనే మహిళ ఆమె మానసిక స్థితి సరిగా లేకపోవడంతో రిజర్వాయర్లో దూకి చనిపోవాలని వెళ్లగా వెంటనే బ్రహ్మంగారిమఠం ఎస్ఐ శివ ప్రసాద్ కు సమాచారం రావడంతో బ్రహ్మంగారిమఠం పోలీస్ ఏఎస్ఐ సుధాకర్ మరియు డ్యూటీ లో ఉన్న పోలీసు సిబ్బంది అయిన నరసింహారెడ్డి,నాగరాజు రిజర్వాయర్ వద్దకు చేరుకొని ఆమెను కాపాడి ఆమె భర్త అయిన షేక్ మాలిక్ భాష కు అప్పగించడమైనది. మానసిక స్థితి సరిగా లేక రిజర్వాయర్ లో దూకడానికి వెళ్లిన ఆమెను కాపాడిన బ్రహ్మంగారి మఠం పోలీసువారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# బ్రహ్మంగారి మఠం లో హుండీ హుండీల లెక్కింపు

- 45 రోజులు గాను హుండీల ద్వారా వచ్చిన ఆదాయం
- మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు ఆధ్వర్యంలో





**బ్రహ్మంగారిమఠం,మే14.అక్షర టైమ్స్:-** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రాంగణంలో భక్తులు సమర్పించుకున్న కానుకలను రూపంగా హుండీలు లెక్కింపు కార్యక్రమా న్ని మఠం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు ఆధ్వర్యంలో దేవదాయ శాఖ జిల్లాఅసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ సమీక్షంలో మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో భక్తుల మధ్య హుండీలను లెక్కించే కార్యక్రమం చేపట్టారు. 45 రోజులు గాను హుండీల ద్వారా వచ్చిన ఆదాయం 40 లక్షల 30 వేల 468 రూపాయలు నాలుగు గ్రాముల బంగారు, 100 గ్రాములు వెండి, గర్భాలయం హుండీలు పోలేరమ్మ హుండీ వచ్చాయని మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ జిపి బ్యాంకు సిబ్బంది చెస్తూర్రు భక్త బృందం, మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా

# బాధ్యతలు స్వీకరించిన ముండ్లపాటి చంద్రశేఖర్

**బ్రహ్మంగారిమఠం,మే14.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ముండ్లపాటి చంద్రశేఖర్ గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా స్థానిక సోషల్ మీడియాలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల మీద వస్తున్న వార్తలకు స్వస్తి పలుకుతూ కళాశాల కరస్పాండెంట్ ఎస్ కే వల్లి గారు నాకు ప్రిన్సిపల్ గా బాధ్యతలు అప్పచెప్పారు. కళాశాల కరస్పాండెంట్ ఆదేశాల మేరకు నేను నేటి నుండి కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరిస్తున్నానని నేటి నుండి నేను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీర్వచనములతో మీడియా మిత్రులు పెద్దల సహాయ సహకారాలతో బ్రహ్మంగారి మఠం మండల వ్యాప్తంగా ఉన్న తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థులకు అందరికీ విజ్ఞప్తి చేస్తూ మా కళాశాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా నియమ నిబంధనలు పాటిస్తూ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం నా బాధ్యతని అంతేకాకుండా డిగ్రీ కళాశాల ద్వారా ఉద్యోగ ఉపాధి కల్పన కు అవకాశం కలిగేలాగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లతో మా కళాశాలను అనుసంధానం చేసుకొని ఇక్కడ చదివిన విద్యార్థులకు చదువు అయిపోగానే ఉద్యోగం పొందే లాగా కృషి చేస్తానని నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన కళాశాల కరస్పాండెంట్ ఎస్ కే వల్లి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, మండల ప్రజల సహాయ సహకారాలతో మీ అందరి సలహాలు తీసుకొని కళాశాల అభివృద్ధికి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలియజేశారు.



# ఆన్‌లైన్ డెలివరీ బాక్స్‌పై ఈ చిన్న గుర్తు ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు!

ఈ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ దాని అధిక-విలువైన ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి ప్రత్యేక రకమైన భద్రతా టేప్‌ను ఉపయోగిస్తోంది. ఈ టేప్‌పై చిన్న గులాబీ, ఎరుపు చుక్కలు ఉంటాయి. ఈ సాంకేతికత చాలా సురక్షితమైనది. ఎవరైనా ఎంత తెలివిగా పార్శిల్.. నేటి బిజీ జీవితంలో ఆన్‌లైన్ షాపింగ్ మన రోజువారీ అవసరంగా మారింది. కానీ, దానితో పాటు, మోసాలు, పార్శిళ్లను ట్యాంపరింగ్ చేసే కేసులు కూడా పెరిగాయి. ఖరీదైన మొబైల్స్ లేదా ఎలక్ట్రానిక్స్ ఆర్డర్ చేసి, సబ్బు లేదా ఇటుకలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఒక ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ తన ఉత్పత్తులను సురక్షితంగా ఉంచడానికి కొత్త, ప్రత్యేక సాంకేతికతను ఉపయోగిస్తోంది. ఇది మిమ్మల్ని మోసం నుండి రక్షిస్తుంది.

**ఈ చిన్న గుర్తు మీ భద్రతా కవచం:**

ఈ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ దాని అధిక-విలువైన ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి ప్రత్యేక రకమైన భద్రతా టేప్‌ను ఉపయోగిస్తోంది. ఈ టేప్‌పై చిన్న గులాబీ, ఎరుపు చుక్కలు ఉంటాయి. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు

**ఈ భద్రతా టేప్ ఎలా పనిచేస్తుంది? రంగు మారే చుక్కలు:**

ఎవరైనా పార్శిల్ తెరవడానికి ప్రయత్నిస్తే, ఈ చుక్కలు వెంటనే రంగు మారుతాయి. వేడికి కూడా గురవుతాయి. ఎవరైనా హీట్ గన్ లేదా ఏదైనా ఇతర వేడిని ఉపయోగించి పార్శిల్ తెరవడానికి




ప్రయత్నించినప్పటికీ, రంగు మారే చుక్కలు స్పష్టంగా కనిపిస్తాయి. ఎవరో పార్శిల్‌ను ట్యాంపర్ చేశారని స్పష్టమవుతుంది. ఈ సాంకేతికత చాలా సురక్షితమైనది. ఎవరైనా ఎంత తెలివిగా పార్శిల్ తెరవడానికి ప్రయత్నించినా వీలుకాని పరిస్థితి ఉంటుంది. ఈ రంగు మారే చుక్కలు ట్యాంపరింగ్‌కు రుజువుగా మారవచ్చు.

**మోసాన్ని నివారించడానికి ఏమి చేయాలి?**

మీ ఆన్‌లైన్ డెలివరీ బాక్స్‌లో అటువంటి గులాబీ లేదా ఎరుపు చుక్కలు కనిపిస్తే, పార్శిల్ తెరవడానికి ముందు ఈ క్రింది చర్యలు తీసుకోవడం తప్పనిసరి:

1. వీడియో చేయండి: పార్శిల్ తెరవడానికి ముందు దాని వీడియో చేయండి.
2. ట్యాంపరింగ్ జరిగితే తిరస్కరించండి: టేప్‌లోని చుక్కల రంగులో ఏదైనా మార్పు లేదా ఏదైనా ట్యాంపరింగ్ కనిపిస్తే, పార్శిల్‌ను అంగీకరించడానికి నిరాకరించండి.
3. కస్టమర్ సర్వీస్‌ను సంప్రదించండి: వెంటనే సంబంధిత ఆన్‌లైన్ షాపింగ్ కంపెనీ కస్టమర్ కేర్ సర్వీస్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయండి.

అప్పుడప్పుడు, మీకు ఖరీదైన ఆర్డర్ వచ్చినప్పుడల్లా, ముందుగా ఈ సెక్యూరిటీ టేప్‌లోని చుక్కలను తనిఖీ చేయడం మర్చిపోవద్దు. ఈ

# జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టే పతంజలి దివ్య ఔషదం! ఎలా వాడాలంటే..?




ఈ రోజుల్లో జుట్టు రాలడం చాలా సాధారణం. పతంజలి దివ్య కేశ్ కాంతి టాబ్లెట్లు, నూనె ఆయుర్వేద మూలికలతో తయారవుతాయి, ఇవి జుట్టు రాలడాన్ని నివారిస్తాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. అధ్యయనాలు 80 శాతం మందిలో జుట్టు రాలడం తగ్గిందని చూపించాయి. ఇది జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం ఒక సాధారణ సమస్యగా మారింది. చిన్న వయసులోనే ప్రజలు ఈ సమస్యతో బాధపడుతున్నారు. మానసిక ఒత్తిడి, ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం, హార్మోన్ల మార్పులు, కాలుష్యం కారణంగా ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. స్త్రీలు లేదా పురుషులు అయినా, జుట్టు రాలడం వల్ల ఆత్మవిశ్వాసం కూడా తగ్గుతుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి, ఇవి జుట్టు రాలడాన్ని ఆపుతాయని చెప్పుకుంటాయి, కానీ పతంజలి నుండి వచ్చిన ఆయుర్వేద ఔషధం జుట్టు రాలడాన్ని ఆపడంలో చాలా ప్రభావవంతంగా ఉందని నిరూపించబడిందని మీకు తెలుసా. జుట్టు రాలడం సమస్యను అధిగమించడానికి పతంజలి తయారుచేసిన ఔషధం ఆయుర్వేద మూలికలతో తయారు చేయబడింది. ఈ ఔషధం పేరు "పతంజలి దివ్య కేష్ టెల్, దివ్య కేష్ కాంతి టాబ్లెట్. ఇది జుట్టు మూలాలను బలోపేతం చేయడానికి, కొత్త జుట్టు పెరగడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. బ్రాహ్మి, ఆమ్లా, భ్రింగ్‌రాజ్, జటమాన్సి, అశ్వగంధ వంటి శక్తివంతమైన ఆయుర్వేద మూలికలను ఈ ఔషధంలో ఉపయోగించారు. ఈ మూలికలు జుట్టుకు పోషణ ఇవ్వడమే కాకుండా నెత్తిమీద రక్త ప్రసరణను పెంచుతాయి, ఇది క్రమంగా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. పతంజలి పరిశోధనా సంస్థ ఇటీవల నిర్వహించిన పరిశోధనలో, ఈ ఔషధాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించే వ్యక్తులను అధ్యయనం చేసినప్పుడు, ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పరిశోధనలో, 80 శాతం కంటే ఎక్కువ మంది జుట్టు రాలడం తగ్గినట్లు కనుగొనబడింది. కొన్ని సందర్భాల్లో, కొత్త జుట్టు పెరుగుదల కూడా కనిపించింది. పరిశోధన ప్రకారం, పతంజలి దివ్య కేశ్ కాంతి మాత్రలు, నూనెను 8 నుండి 12 వారాల పాటు నిరంతరం ఉపయోగించిన వ్యక్తుల జుట్టు నాణ్యతలో మెరుగుదల కనిపించింది, తల చర్మం ఆరోగ్యంగా మారింది.

**ఎలా ఉపయోగించాలి?**

దివ్య కేశ్ టెల్- పడుకునే ముందు జుట్టు మూలాలపై మీ వేళ్లతో సున్నితంగా మసాజ్ చేసి రాత్రంతా అలాగే ఉంచండి. ఉదయం తేలికపాటి షాంపూతో కడగాలి. దివ్య కేష్ కాంతి మాత్రలు- డాక్టర్ సలహా మేరకు ప్రతిరోజూ ఒకటి నుండి రెండు మాత్రలు గోరువెచ్చని నీటితో తీసుకోండి.

**ఎవరికి ఎక్కువ ప్రయోజనం?**

ఈ ఔషధం చాలా కాలంగా జుట్టు రాలడం సమస్యతో బాధపడుతూ, రసాయన ఉత్పత్తులను ఉపయోగించి అలసిపోయిన వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది జుట్టును వేర్ల నుండి పోషిస్తుంది, జుట్టును బలంగా, మందంగా, మెరిసేలా చేస్తుంది. మార్కెట్లో ప్రజలు ఈ ఔషధాన్ని చాలా ఇష్టపడుతున్నారు. చాలా మంది సోషల్ మీడియా, పతంజలి ప్లాట్‌ఫామ్‌లలో దీని మంచి ఫలితాలను పంచుకున్నారు. చాలా మంది వినియోగదారులు ఖరీదైన చికిత్సలను వదిలి ఈ ఆయుర్వేద ఔషధాన్ని తీసుకున్నప్పుడు, వారికి నిజమైన ఉపశమనం లభించిందని చెబుతారు.

ఇది జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం ఒక సాధారణ సమస్యగా మారింది. చిన్న వయసులోనే ప్రజలు ఈ సమస్యతో బాధపడుతున్నారు. మానసిక ఒత్తిడి, ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం, హార్మోన్ల మార్పులు, కాలుష్యం కారణంగా ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. స్త్రీలు లేదా పురుషులు అయినా, జుట్టు రాలడం వల్ల ఆత్మవిశ్వాసం కూడా తగ్గుతుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి, ఇవి జుట్టు రాలడాన్ని ఆపుతాయని చెప్పుకుంటాయి, కానీ పతంజలి నుండి వచ్చిన ఆయుర్వేద ఔషధం జుట్టు రాలడాన్ని ఆపడంలో చాలా ప్రభావవంతంగా ఉందని నిరూపించబడిందని మీకు తెలుసా.ఇది జుట్టు మూలాలను బలోపేతం చేయడానికి, కొత్త జుట్టు పెరగడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. బ్రాహ్మి, ఆమ్లా, భ్రింగ్‌రాజ్, జటమాన్సి, అశ్వగంధ వంటి శక్తివంతమైన ఆయుర్వేద మూలికలను ఈ ఔషధంలో ఉపయోగించారు. ఈ మూలికలు జుట్టుకు పోషణ ఇవ్వడమే కాకుండా నెత్తిమీద రక్త ప్రసరణను పెంచుతాయి, ఇది క్రమంగా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

# మండే వేసవిలో ప్రయాణం కూల్..కూల్.. మెరుగైన ఏసీతో వచ్చే టాప్ కార్లు ఇవే..!











భారతదేశంలో ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. ఈ ఎండల్లో ప్రయాణం అంటే పెద్ద ప్రహసనంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సౌకర్యవంతమైన ప్రయాణానికి మండే వేసవిలో సమర్థవంతమైన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలు కలిగిన కార్లు ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ముఖ్యంగా పట్టణాల్లో కార్లల్లో ప్రయాణించాలంటే సమర్థవంతమైన క్యాబిన్ కూలింగ్ అవసరం. వేడిని సులభంగా అధిగమించడానికి అత్యంత ప్రభావవంతమైన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను అందించే భారతదేశంలోని ఐదు కార్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మారుతి సుజుకి డిజైర్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. మారుతి సుజుకి డిజైర్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అం ద ు బా టు ు లో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హ్యుందాయ్ క్రెటా డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది. హ్యుందాయ్ క్రెటా డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది.

2 / 5

హోరిండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హోరిండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హోరిండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హోరిండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

3 / 5

మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్). మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్).

4 / 5

టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్, ఫంట్ సీట్ ప్యాసింజర్‌కు కస్టమైజ్డ్ ఉష్ణోగ్రత సెట్టింగ్‌ను అనుమతిస్తుంది. ఈ ఎస్‌యూవీ క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం ఏక్యూఐ డిస్ప్లేతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్ను అందిస్తుంది. టాటా హారియర్ రూ. 14.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో కొనుగోలు చేయవచ్చు. టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్, ఫంట్ సీట్ ప్యాసింజర్‌కు కస్టమైజ్డ్ ఉష్ణోగ్రత సెట్టింగ్‌ను అనుమతిస్తుంది. ఈ ఎస్‌యూవీ క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం ఏక్యూఐ డిస్ప్లేతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్ను అందిస్తుంది. టాటా హారియర్ రూ. 14.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో కొనుగోలు చేయవచ్చు.

# అమెరికాకు వెళ్లే ఎయిర్ ఇండియా విమానం మొదట మంగోలియాకు ఎందుకు వెళ్తుంది?




ఉత్తర అమెరికా, కెనడాకు ఎయిర్ ఇండియా విమానాలు మంగోలియా గగనతలాన్ని ఉపయోగిస్తున్నాయి. ఎయిర్ ఇండియా ప్రతి నెలా ఉత్తర అమెరికా, కెనడాకు దాదాపు 71 విమానాలను నడుపుతుంది. అదే సమయంలో ఢిల్లీ నుండి ఎగురుతున్న ఉత్తర అమెరికా, కెనడా విమానాలు సాంకేతిక మద్దతు కోసం కోల్‌కతా విమానాశ్రయంలో ఆగుతున్నాయి. ఎయిర్ ఇండియా ఈ మార్పు ఎందుకు చేసిందో తెలుసుకుందాం.

**భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తత ఒక పెద్ద కారణంగా మారింది:**

గతంలో ఈ ఎయిర్ ఇండియా విమానాలు పాకిస్తాన్ గగనతలాన్ని ఉపయోగించి తమ గమ్యస్థానాలకు చేరుకునేవి. కానీ ఇండో-పాక్ ఉద్రిక్తత తర్వాత మొదట పాకిస్తాన్ భారత విమానాల కోసం తన గగనతలాన్ని మూసివేసింది. తరువాత ఏప్రిల్ 30న భారతదేశం పాక్ ఎయిర్‌లైన్స్ కోసం తన గగనతలాన్ని మూసివేసింది. మే 10న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, రెండు దేశాలు తమ వైమానిక ప్రాంతాన్ని ఒకదానికొకటి తెరవలేదు.

**ఖర్చు తగ్గించడానికి ఈ మార్గం:**

పాకిస్తాన్ వైమానిక ప్రాంతం మూసివేసిన తర్వాత తన విమానాల ఖర్చును తగ్గించుకోవడానికి ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికా, కెనడాకు తన విమానాల కోసం మంగోలియా మార్గాన్ని ఎంచుకుంది. ఉత్తర అమెరికాకు వెళ్లే కొన్ని విమానాలు ఇంధనం నింపడం కోసం కోల్‌కతాలో సాంకేతికంగా ఆగుతున్నాయి. దీని తరువాత ఈ విమానాలు 14 గంటలు గాల్లో నిరంతరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఉత్తర అమెరికా నగరాలను ఢిల్లీని కలిపే కొన్ని విమానాల కోసం మంగోలియన్ వైమానిక స్థలాన్ని ఉపయోగించడం, కోల్‌కతాలో సాంకేతిక స్టాప్ వంటివి ఎయిర్ ఇండియా ఎంచుకున్న ప్రత్యామ్నాయాలలో ఉన్నాయని ఆ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికా నగరాలకు 71 విమానాలను నడుపుతోంది, వాటిలో 54 విమానాలు రాజధాని ఢిల్లీ నుండి వెళ్తున్నాయి. మిగిలిన విమానాలు ఇతర నగరాల నుండి వెళ్తున్నాయి. ఈ విమానాలు ఉత్తర అమెరికాలోని చికాగో, న్యూయార్క్, వాషింగ్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, న్యూవార్క్, కెనడాలోని టొరంటో, వాంకోవర్‌లకు వెళ్తాయి.

**విమాన సిబ్బంది ఎనిమిది గంటలు మాత్రమే పని చేయగలరు:**

విమాన సిబ్బంది నిరంతరం ఎనిమిది గంటలు మాత్రమే పని చేయగలరని ఏవియేషన్ రెగ్యులేటర్ చెబుతోంది. అందుకే ఉత్తర అమెరికా, కెనడాకు విమానాలను రెండు సెట్ల సిబ్బంది తగ్గిస్తున్నారు. నిజానికి, ఎయిర్ ఇండియా విమానాలు 14 గంటలు నిరంతరం ఎగురుతూ ఉంటాయి. ఎందుకంటే అవి మధ్యలో ఆగితే, ఇంధనం, ల్యాండింగ్ ఛార్జీలను విడిగా చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల ఎయిర్ ఇండియా విమానాల ఖర్చు పెరుగుతుంది.

# పాకిస్థాన్ జెండాలు.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌కు కేంద్ర ప్రభుత్వ నోటీసులు!




కేంద్ర వినియోగదారుల సంరక్షణ అధికార సంస్థ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఉబుయ్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు నోటీసులు జారీ చేసింది. పాకిస్తాన్ జెండాలు, సంబంధిత వస్తువుల అమ్మకాలను వెంటనే నిషేధించాలని ఆదేశించింది. పాకిస్తాన్‌తో ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. జాతీయ భావాలకు విరుద్ధంగా ఉన్న వస్తువులను తొలగించాలని ప్లాట్‌ఫామ్‌లను కోరింది. పాకిస్తానీ జెండాలు, పాక్ సంబంధిత వస్తువుల అమ్మకాలపై అమెజాన్ ఇండియా, ఫ్లిప్‌కార్ట్, ఉబుయ్ ఇండియా, ఎట్సీ వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ బుధవారం నోటీసులు జారీ చేసింది. అటువంటి వస్తువులు ఉంటే వెబ్‌సైట్ నుంచి వెంటనే తొలగించి, జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. దీనికి సంబంధించిన ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో ఒక నేపాలీ జాతీయుడు సహా 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన తరువాత పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల పెరిగిన విషయం తెలిసిందే. ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7 తెల్లవారుజామున పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. ఈ ఆపరేషన్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అంతకుముందు భారతదేశంలో పనిచేస్తున్న ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తాన్ జెండాలు, ఇతర వస్తువుల అమ్మకాలను నిషేధించాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్, ప్రహ్లాద్ జోషిలను కోరింది. భారతదేశం ప్రత్యర్థిపై 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించినప్పటికీ, పాకిస్తాన్ జెండాలు, వస్తువులను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా చేయవచ్చని పరిశ్రమ కేంద్ర మంత్రికి రాసిన లేఖలో రాసింది. మన జాతీయ భావాలు, సార్వభౌమాధికారం మూలాన్ని తాకే విషయంపై నా తీవ్ర ఆందోళనను వ్యక్తం చేయడానికి ఈ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తాన్ జెండాలు, లోగో ఉన్న మగ్గులు, టీ-షర్టులు బహిరంగంగా అమ్ముడవుతున్నాయని వెలుగులోకి వచ్చింది అని జాతీయ అధ్యక్షుడు భారతీయ మంత్రి గోయల్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మన సాహసోపేతమైన సాయుధ దళాలు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఆపరేషన్ సిందూర్‌లో చురుకుగా నిమగ్నమై ఉన్నప్పటికీ ఈ ఆందోళనకరమైన పరిస్థితి బయటపడుతుంది అని ఆయన అన్నారు. మన దేశాన్ని కాపాడుకోవడానికి మన సైనికులు అసమానమైన ధైర్యం, త్యాగాలను ప్రదర్శిస్తున్న సమయంలో శత్రు దేశాన్ని సూచించే వస్తువులను అమ్మడం అసహ్యకరమైనది మాత్రమే కాదు, పూర్తిగా ఆమోదయోగ్యం కాదని ఆ సంస్థ తెలిపింది. ఈ నేపథ్యంలో భారతదేశంలో పనిచేస్తున్న అన్ని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తానీ జెండాలు, లోగోలు, ఇతర సంబంధిత వస్తువుల అమ్మకాలను వెంటనే నిషేధించాలని ఈ-కామర్స్ సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

# పాకిస్థాన్ కంటే మా దేశంలోని రెండు రాష్ట్రాల అధికం! మీకెందుకు రా మాతో యుద్ధం..?




పాకిస్తాన్ ఆర్థిక వృద్ధి నానాటికీ క్షీణించిపోతోంది. 1958 నుండి ఇప్పటి వరకు ఐఎంఎఫ్(ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్) ఏకంగా 24వ బెయిల్ అవుట్లు ఇచ్చింది. అయినా కూడా పాకిస్థాన్ సరైన ఆర్థిక వృద్ధిని సాధించలేకపోతుంది. వాళ్ల ఆర్థిక పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే.. ఇండియాతో యుద్ధానికి దిగుతాం అని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ నవ్వులపాలవుతోంది. నిజాలు మాట్లాడుకుంటే.. పాకిస్థాన్ ఏ కొసానా కూడా ఇండియాకు పోటీ కానేకాదు. ఇండియాతో ఎందుకు కనీసం ఇండియాలో భాగమై ఓ రెండు రాష్ట్రాలతో కూడా పాకిస్తాన్ పోటీ పడలేకపోతోంది. పాకిస్థాన్ జీడీపీ(గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) కంటే కూడా ఇండియాలోని మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ అధికం. ఐఎంఎఫ్ తాజా డేటా ప్రకారం.. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ 2.6 శాతం వృద్ధి చెందింది, దాని జీడీపీ సుమారు 373.08 బిలియన్ డాలర్లుగా ఉంది. రాజకీయ అస్థిరత, అధిక ద్రవ్యోల్బణం, పేలవమైన చెల్లింపుల బ్యాలెన్స్ వంటి పునరావృత సమస్యలు పాకిస్తాన్ వృద్ధిని తగ్గిస్తూనే ఉన్నాయి. అదే క్రమంలో భారతదేశ జీడీపీ దూసుకుపోయింది. పాకిస్తాన్ వృద్ధి కంటే దాదాపు 10 రెట్లు ఎక్కువ వృద్ధిని సాధించింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఇండియా ఒకటి. 2025 నాటికి భారతదేశ వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతం వద్ద ఉంది. ప్రస్తుత ధరల వద్ద దేశ జీడీపీ 4 ట్రిలియన్ డాలర్లను అధిగమించింది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. భారతదేశంలో కీలక రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ కూడా ఇప్పుడు పాకిస్తాన్ జీడీపీ కంటే ఎక్కువగా ఉంది. మహారాష్ట్ర స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (%+ాణూ%) రూ. 42.67 లక్షల కోట్లు, తమిళనాడు %+ాణూ% రూ.31.55 లక్షల కోట్లు. మహారాష్ట్ర, తమిళనాడు రెండూ కూడా భారీ పారిశ్రామికీకరణతో దేశంలో కీలకమైన పారిశ్రామిక, ఆటోమోటివ్ కేంద్రాలుగా ఉన్నాయి. కాగా పాకిస్థాన్ ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ రక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తూనే ఉంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను పాకిస్థాన్ రక్షణ బడ్జెట్‌ను 16.4 శాతం పెంచి 7.37 బిలియన్ డాలర్లు(సుమారుగా రూ. 60,655 కోట్లు) కేటాయించింది. ఇండియా 2026 ఆర్థిక ఏడాదికి గాను రక్షణ కోసం 81.72 బిలియన్ డాలర్లు (రూ. 6.72,556 కోట్లు) కేటాయించింది. ఇది గత సంవత్సరం కంటే 4.7 శాతం ఎక్కువ. ఇలా పాకిస్థాన్ జీడీపీ కంటే మన దేశంలో రెండు రాష్ట్రాల జీడీపీ అధికంగా ఉండటంతో మాతో మీకెందుకు యుద్ధం అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పాకిస్థాన్‌ను ట్రోల్ చేస్తున్నారు.

# లివర్ సమస్యతో బాధపడుతున్నారా? అయితే పతంజలి అందించే ఈ దివ్య ఔషధాలు వాడండి చాలు!




అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా కొవ్వు కాలేయం వంటి సమస్యలు వస్తాయి. పతంజలి వంటి ఆయుర్వేద సంస్థలు కొవ్వు కాలేయం నివారణకు మరియు చికిత్సకు అనేక మందులను అందిస్తున్నాయి. లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య కాసిమ్ భస్మ వంటి మందులు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం ముఖ్యం. క్రమ పద్ధతిలో లేని జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక రకాల కాలేయ సమస్యలు సంభవిస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారు. కొవ్వు కాలేయం అనేది చెడు ఆహారపు అలవాట్ల వల్ల కలిగే వ్యాధి. ఇది కాకుండా ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించడం వల్ల కూడా వస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య పెరిగితే లివర్ సిర్రోసిస్ వచ్చే ప్రమాదం ఉంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఆయుర్వేద మందులు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. పతంజలిలో కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక మందులు కూడా ఉన్నాయి. ఈ రోజుల్లో కొవ్వు కాలేయ సమస్య చాలా వేగంగా పెరుగుతోంది. ఫ్యాటీ లివర్ రావడానికి ప్రధాన కారణం మారిన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు మాత్రమే కాదు. వ్యాయామం చేయకపోవడం వల్ల కూడా కొవ్వు కాలేయం ఏర్పడుతుంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి వ్యాయామం చాలా ముఖ్యం. మీకు ఇంకా ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే, దాని కోసం మీరు కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవచ్చు. వీటిలో ఆయుర్వేద మందుల వినియోగం కూడా ఉంది. అవసరాన్ని బట్టి ఆయుర్వేద మందులు తీసుకుంటే వాటికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి పతంజలి మార్కెట్లో అనేక మందులను తయారు చేసింది. ఈ మందులలో కొన్నింటిని ఉపయోగించడం ద్వారా, కాలేయ ఆరోగ్యం క్షీణించకుండా నిరోధించవచ్చు.

**కాలేయ వ్యాధికి పతంజలి మందులు ఏమిటి?**

హరిద్వార్‌లోని పతంజలి పరిశోధనా సంస్థ నిర్వహించిన పరిశోధనలో పతంజలి లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య కాసిమ్ భస్మ, బెల్ మురబ్బా కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని వెల్లడైంది. ఇది కాకుండా, మీరు దివ్య గోధన్ ఆర్క్ దివ్య పునర్నవరిష్ట కూడా తీసుకోవచ్చు. దివ్య లివ్ అమృత్ టాబ్లెట్ (%ణఱఙఱఝ ాఱఙ ాూఎతీఔ ఖఎశ్రీవ్%) కొవ్వు కాలేయంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. వీటితో పాటు, గోరింటాకు రసం, బెర్రీలు కూడా కాలేయ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**వైద్యుని పర్యవేక్షణలో మందులు తీసుకోండి**

లివర్ ఫ్యాటీ లివర్, తీవ్రమైన కాలేయ వ్యాధి విషయంలో కూడా లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య సర్వకల్ప్ క్వాత్ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఫ్యాటీ లివర్ రెండవ దశకు చేరుకుంటే, వైద్యుడి పర్యవేక్షణలో మందులు తీసుకోవడం మంచిది. మందుల మోతాదు, సమయాన్ని వైద్యులు నిర్ణయిస్తారు. ఇది వీలైనంత త్వరగా ఉపశమనం అందిస్తుంది. మీ వ్యాధిని బట్టి వైద్యుడు మందులను ఎంపిక చేసుకుంటాడు, వాటిని నిర్ణీత కాలం పాటు తీసుకోవాలని మీకు సలహా ఇస్తారు. అనేక తీవ్రమైన కాలేయ వ్యాధులకు ఆయుర్వేద మందులతో చికిత్స కూడా సాధ్యమే.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. డీఏ మూడు శాతం పెంచే అవకాశం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ ఏడాది మార్చిలో డీఏను 2 శాతం పెంచింది. ఈ పెంపు జనవరి 1, 2025 నుంచి అమల్లోకి వచ్చింది, దీని వల్ల కోటి మందికి పైగా ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందారు. ఈ సవరణతో డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. దీని వల్ల ప్రభుత్వ ఉద్యోగుల జీతం పెరిగింది. మునుపటి డీఏ పెంపు జూలై 2024లో చేశారు. ఆ సమయంలో దీనిని 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు జూలై-డిసెంబర్ 2025 కాలానికి తదుపరి డీఏ పెంపు నవీకరణ కోసం ఎదురు చూస్తున్నారు. ఇది 7వ వేతన సంఘం కింద షెడ్యూల్ చేసిన చివరి డీఏ భత్యం పెంపు అవుతుంది. ఇది అక్టోబర్/నవంబర్ నాటికి ప్రకటిస్తారని భావిస్తున్నారు. డీఏ పెంపును సంవత్సరానికి రెండుసార్లు ప్రకటిస్తారు %-% మార్చి/ఏప్రిల్‌లో ఒకసారి, అక్టోబర్/నవంబర్‌లో రెండవసారి ప్రకటిస్తారు. కార్మిక మంత్రిత్వ శాఖ పరిధిలోని లేబర్ బ్యూరో మార్చి 2025 సంవత్సరానికి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్ డేటాను విడుదల చేసింది. ఈ డేటాలో డీఏ పెంపుపై కొత్త ఆశలు కల్పించారు. మార్చిలో సీపీఐఐడబ్ల్యూ సూచిక 0.2 పాయింట్లు పెరిగి 143.0కి చేరుకుంది. సీపీఐఐడబ్ల్యూ సూచిక అంటే పారిశ్రామిక కార్మికుల వినియోగదారుల ధరల సూచిక. ఇది భారతదేశంలోని పారిశ్రామిక కార్మికుల ద్రవ్యోల్బణాన్ని ప్రత్యేకంగా వస్తువులు, సేవల బుట్ట ధరలలో మార్పులను ట్రాక్ చేయడం ద్వారా కొలుస్తుంది. డీఏ పెంపు గణన సీపీఐఐడబ్ల్యూ డేటాతో ముడిపడి ఉన్నందున ఇది సానుకూల సంకేతమని నిపుణులు చెబుతున్నారు. ఏడో వేతన కమిషన్ కింద 12 నెలల సీపీఐఐడబ్ల్యూ సగటును తీసుకొని డీఏ / డీఆర్ పెంపును లెక్కిస్తారు. గతంలో అంటే నవంబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు ఏఐ సీపీఐఐడబ్ల్యూ ఆధారంగా ద్రవ్యోల్బణం సంఖ్యలలో నిరంతర తగ్గుదల కనిపించింది. ఇప్పుడు ట్రెండ్ మారినందున, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అధిక సీపీఐఐడబ్ల్యూ ఆధారంగా మంచి డీఏ పెంపును పొందుతారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**డీఏ పెంపు ఎంత?**

మార్చి 2025 వరకు సగటు ఆధారంగా, అంచనా వేసిన డీఏ 57.06 శాతానికి చేరుకుంది. సీపీఐఐడబ్ల్యూ గణాంకాలు ఏప్రిల్, మే, జూన్ 2025లో స్థిరంగా ఉంటే లేదా కొద్దిగా పెరిగితే ఈ సగటు 57.86 శాతానికి పెరగవచ్చు. సాధారణంగా డీఏ పెంపు శాతం సమీప పూర్ణ సంఖ్యకు రౌండ్ చేస్తారు. కాబట్టి సగటు 57.50% మించితే డీఏ 58 శాతానికి పెరగవచ్చు. అది 57.50% కంటే తక్కువగా ఉంటే డీఏ 57 శాతం వద్దనే ఉండవచ్చు. అంటే జూలై 2025లో డీఏ లో 2% లేదా 3% పెరుగుదల ఉండవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com